''గుంపుల ని పల్లె స్టేజ్ రోకో భయ్యా''

కండక్టర్ అరుపు తో భారంగా ఆగింది ఎర్రబస్సు.

అంతసేపూ పో పడుతూ పరుగెత్తి వస్తున్న దుమ్ము తన ప్రత్యర్థి ఆగిపోయే ౨కి విజయగర్వంతో చుట్టుముట్టేసింది.

పెరిగిన బస్సు ఛార్జీ ా ఒక్కసారిగా దుమ్ము కమ్ముకోవడంతో ఉక్కిరిబిక్కిరయ్యా రు ప్రయాణికులు. ఛార్జీల వాతలు, ధ ు మోతలు భరించక తప్పదన్నట్లుగా ముక్కుకు చేతులు అడ్డం పెట్టుకున్నా .

అయిదారుగురు ప్ర ా ణికులు దిగేశారు. సూట్ కేసు, బ్యాగు తీసుకుని ది ా నికి లేచింది ఒక యువతి ఎవ ష్టపడుతూ.

''ఫర్వాలేదు. మీరు గం డమ్మా'' ఇద్దరు ప్రయా ' కులు లగేజి అందుకున్నా సాయం పట్టడానికి.

వారిని తేరిపార చూసింది. తనవల్ల కాన ప్పుడు తప్పేముందను ని మౌనంగా దిగేసింది.

మారుమూల పల్లెట ూరి స్టేజిలో లగేజితో ఒంటరి దిగిన ఆమెను అందరూ ఆస క్తిగా చూశారు.

''ఇక్కడినుంచి ఊళ్ ]కి

**జానకీ శ్రీనివాస్**


వెళ్లాలంటే అయిదు కిలోమీటర్లు న వాలమ్మా. అదిగో పొలాలు కనిపిస్తున్నాయే అక్కడే ఊరు'' చెప్పాడతను.

బస్సులో నుంచి దిగి ఒక యువకుడు దగ్గరగా వచ్చాడు''పదండి లగేజి తీసు కొస్తాను'' అన్నాడు నవ్వు ా.

''అక్కర్లేదు. నేను తె ్చుకోగ లను'' అందామె చిరాకు ంతా మొహంలోకి తెచ్చుకుంటు ా.

యూనివర్శిటీలో త ఫ్రెండ్

# పల్లెమనసు



చెప్పిన మాటలు గుర్తుకొచ్చాయి. ''ఏదో ఒక వంకతో దగ్గరవ్వాలని చూస్తారు. చెయ్యాల్సిన న్యూసెన్సంతా చేస్తారు. చివరికి బలయ్యేదని మనమే'' అవే మాటలు చెవుల్లో గింగురుమంటున్నాయి.

''పరిచయం పెంచుకోవాలనే ఉద్దేశంతో సహాయం చేయడానికి రాలేదండి. ఈ ఎండలో అంత దూరం మీరెలాగూ లగేజి మొయ్యలేరు. ఇటివ్వండి'' అంటూ చొరవగా తీసుకున్నాడు.

'నా మనసులో ఉన్నది అంత నిక్కచ్చిగా చెప్పేశాడేమిటి?' అనుకుని ఉలిక్కి పడింది. బయటపడనట్లుగా సర్దుకుని మౌనంగా నడవసాగింది.

''ఊర్లో ఎవరింటికి వెళ్లాలండి' అడిగాడతను క్యాజువల్గా.

'ఇతనికెందుకో అన్ని విషయాలు చొరవ పెంచుకోవడా నికి కాకపోతే' అనుకుంది మనసులో.

''ఏదో విధంగా మాటలు కలుపుతున్నాన నుకోకండి. ఈ టైంలో ఊళ్ళో ఎవ్వరూ ఇళ్ళలో ఉండ రండీ, పొలాలకు వెళ్లి ఉంటారు. మీరు ఎవరిం టికె ళ్లాలో చెబితే అక్కడ దిగబెడతాను'' అన్నాడతను మళ్లీ చెరగని చిరునవ్వుతో.

''సర్పంచ్ విద్యాధర్గారింటికి వెళ్లాలండి'' చిరాకు ధ్వనిస్తున్న గొంతుతో అంది.

''సర్పంచ్ ఇంటికా!'' అంటూ ఏదో చెప్పబోయాడు.

''ఏం వివరాలన్నీ చెబితే తప్ప తీసికెళ్లరా?'' కోపం ధ్వనించిందామె గొంతులో.

ఆమె అసహనాన్ని చూసి మాట్లా ట్లాడకుండా నడక ప్రారంభించాడతను.

★ ★ ★

ఆకాశం కిందికి వచ్చి ఆకుపచ్చగా నేలమీద

A అడల్ట్స్ ఓన్లీ కథ!

పరుముకుందా అన్నట్టుగా ఉన్న పంటపొలాలు...వరసైన బావ కొంటెగా చెవిలో ఏదో గుసుగుసలాడగానే సిగ్గుల బిల్లై ఒక చేత్తో పరికిణీ, మరో చేత్తో జడ కుచ్చులు పట్టుకుని తుర్రుమనే సరదలి పిల్లలా పైరగాలి పొలాల మీదినుంచి పరిగెడుతూ వచ్చి ముఖానికి తగులుకుంటే హాయిగా ఉందామెకు. గుడ్లురిమి చూసే ఇంటి పెద్దల్లా పైనుంచి ఎండ చుర్రుమంటున్నా లెక్కచేయడం లేదామె.

''ఆ పొలాలకు అవతల ముందుగా కనిపించేదే సర్పంచి ఇల్లు. ఊరంతా ఆ వెనకాల ఉంటుంది.'' అతను చెప్పడంతో ఈ లోకంలోకి వచ్చింది.

అటువైపు చూసిందామె. పొలాలకు ఎదురుగా తెల్లగా, ఠీవిగా నిలబడిందా ఇల్లు. పచ్చని పంటపొలాలను ప్రగా చూసేందుకు ప్రకృతి నిలబెట్టిన దేవాలయంలా ఉంది.

గేటు దగ్గరికి చేరుకున్నారు

ఆవరణ నిండా రకరకాల పూలమొక్కలు. వరుసగా కొబ్బరి, అరటి చెట్లతో అందంగా ఉన్నాయా పరిసరాలు.

'రంగా' అంటూ పిలిచాడతను.

అరటిచెట్లకు పాదులు కడుతున్న రంగా పరుగెత్తుకుంటూ వచ్చాడు వినయంగా.

''ఈవిడ పట్నం నుంచి వచ్చారు. అమ్మగారి దగ్గరికి తీసికెళ్ళు. ఈ సామాన్లు లోపలపెట్టు'' అన్నాడతను.

''అమ్మగారూ'' పిలిచాడు రంగా బయటినుంచే.

''ఏంట్రా ఆ అరుపులు'' అంటూ వచ్చింది ఒక పెద్దావిడ కళ్ళజోడు సరిచేసుకుంటూ.

''నమస్కారం బామ్మగారు! నాపేరు రజని. నవనీతం మాస్టారి కూతుర్ని. ఈ ఊరికి స్కూలు టీచర్‌గా వచ్చాను'' వినయంగా చెప్పింది.

''అక్కడే నిలబడ్డావేం. లోపలికి రామ్మా'' అంటూ సంతోషంగా ఆహ్వానించింది కావేరమ్మ.

''సర్పంచి గారు లేరా?'' పొడవాటి చెక్కసోఫాలో కూర్చుంటూ అడిగింది రజని.

''టౌనుకి వెళ్లాడు. వస్తాడులే. నీవు వస్తున్నట్లు మీ నాన్న ఉత్తరం రాశాడట కదా చెప్పాడు.''

''స్నానం చేసెయ్. భోజనం చేద్దువుగాని'' అంటూ చేయి పట్టుకుని లోపలికి తీసుకెళ్లింది కావేరమ్మ.

★ ★ ★

హాలులో ఉయ్యాల బల్లపై కూర్చుని పూలు అల్లుకుంటూ రజని ''అమ్మా''అని పిలుస్తూ లోపలికి వస్తున్న యువకుడిని చూసి ఆశ్చర్యంగా చూసింది.

''ఏరా ఇంత ఆలస్యమైందేంటి?'' అంటూ లోపలినుంచి వచ్చింది కావేరమ్మ.

తన లగేజి మోసుకొచ్చిన అతను కావేరమ్మతో మాట్లాడడాన్ని ఆశ్చర్యంగా చూస్తోంది.

''అమ్మాయి రజనీ. మా అబ్బాయి విద్యాధర్. ఈ ఊరి సర్పంచి'' అంటూ గర్వంతో అనడంతో ఈ లోకంలోకి వచ్చింది.

''మీ నాన్నగారు ఉత్తరం రాశారండీ. చిన్నప్పుడు నేను ఆయన దగ్గరే చదువుకున్నాను. ఇక్కడ మీకు ఏ ఇబ్బందీ ఉండదు. స్కూల్లో రేపు జాయినవుదురుగాని. భోజనం చేశావా అమ్మా'' అంటూ తల్లివైపు తిరిగాడు విద్యాధర్.

''లేదు బాబూ. నీ కోసమే చూస్తున్నాను. కాళ్ళు కడుక్కుని రా. అందరం కలిసే తిందాం'' అంది కావేరమ్మ.

★ ★ ★

మరుసటిరోజు వెంట ఉండి స్కూలుకు తీసుకెళ్లి అందరికీ పరిచయం చేశాడు విద్యాధర్.

''పంచాయతీ ఆఫీసులో మీటింగ్ ఉందండి. స్కూలు అయ్యాక ఆయా ఇంటిదాకా తోడొచ్చి దిగబెడుతుంది'' అన్ని జాగ్రత్తలూ చెప్పి వెళ్లిపోయాడతను.

'ఏంటో! అన్నీ ఈయనగారు చెప్పాలా. నాకు తెలియదా ఏమిటి?' అనుకుంది మనసులో.

## దటీజ్ సెలీనా!

**సెలీనా జైట్లీ ఈమధ్య సంజయ్ నారంగ్‌తో ప్రేమాయణం విషయమై వార్తల్లోకెక్కింది. 'సంజయ్ నారంగ్‌తో నాకెలాంటి లింకూ లేదు. అతను సుస్మితకి బాయ్‌ఫ్రెండ్‌గా నాకు పరిచయం. అంతకు మించి ఎలాంటి బంధాలూ మామధ్య లేవు. నాకు ఓ తండ్రి వున్నాడు. మరో తండ్రి అవసరం నాకు లేదు' అంటోంది. సుస్మిత బాయ్‌ఫ్రెండ్ ఈమెకి తండ్రిలాంటివాడా? అంటే తన వయసుని మరీ తగ్గించేసుకుంటున్నట్టా? సుస్మిత వయసు పెంచేస్తున్నట్టా? ప్చ్!**



లంచ్ అవర్లో తనని కలవడానికి ఎవరో వచ్చారని ఆయా చెబితే వెళ్లింది ఎవరా అనుకుంటూ రజని.

ఇద్దరు ముగ్గురు వ్యక్తులు ఉన్నారక్కడ. రైతుల్లా కనిపిస్తున్నారు.

''నమస్కారం అమ్మా! మీరు నవనీతం మాస్టారి అమ్మాయట కదా! సర్పంచి బాబు చెప్పారు. మాస్టారు ఎలా ఉన్నారమ్మా!'' అడిగారు ఆప్యాయంగా.

''బాగానే ఉన్నారు'' అంది ముక్తసరిగా.

''ఇవిగోండి జున్నుపాలు, ఇంటికెళ్లాక కాచి తాగండి. ఏమైనా అవసరముంటే కబురు పంపండి'' అంటూ వెనుదిరిగారు.

'ఏమిటి ఈ పల్లెటూరి వాళ్ల న్యూసెన్స్. ఏదో వంకతో తనతో మాట్లాడాలని ప్రయత్నిస్తున్నారు' అనుకుంది చిరాగ్గా రజని.

పల్లెటూళ్ళలో జాబ్ చెయ్యనని నాన్నతో ఎంత చెప్పినా వినలేదు. ఇంత చదువుకుని ఈ పల్లెటూరిలో పనిచేయడం శుద్ధ దండగ. ఏదైనా టౌనుకి ట్రాన్స్‌ఫర్ చేయించుకుని వెళ్లిపోవాలి అనుకుంది.

★ ★ ★

''ఈరోజు ఆదివారమే కదా. ఇంట్లో ఉండి ఏం చేస్తారు? అలా బయటకెళ్లి వద్దాం పదండి. మా పొలాలు, తోట, చెరువు చూపిస్తాను. చాలా బాగుంటుంది'' అంటూ వచ్చాడు విద్యాధర్.

తనతో మాట్లాడడానికి ఇదో వంక అను

కురిది రజని.

''వెళ్లిరామ్మా. అలా తిరిగొసి ా! చల్లగాలి పీల్చినట్టుంటుంది'' అంది అక్కడే ఉన్న కావేరమ్మ.

ఇక లేవక తప్పింది కాదు రజ కి.

''ఈ వాతావరణం చూస్తుం ే మీకెలా ఉందండీ'' అడిగాడు విద్యాధర్.

''ఫ్లోటింగ్‌గా ఉంది'' అంది రజని.

''ఏంటండీ అంత సింపుల్‌గా చెప్పేశారు. నాకైతే ఎలా ఉందో తెలుసా'' అన్నాడతను.

''మీకు మరోలా కూడా ఉం ా, అయితే చెప్పండి మరి!'' అంది వెటకారం ధ్వనిస్తున్నట్టుగా.

''అలసిపోయినప్పుడు సేదతీ రడానికి ప్రకృతి ఏర్పాటుచేసుకున్న ఉద్యానవనంలా నేలపై పరచుకున్న పంట ొలు, తాము పుట్టిన నేలతల్లి పాదాలు కడిగేందుకు వడివడిగా పరిగెడుతున్న క ువనీళ్లు. మేమున్నాం భరోసా అంటూ ఠీవిగా నిలబడ్డ చెట్లు, గడ్డివాము చాటు కొత్త దంపతుల గుసగుసల్లా పైరగాలి చేస్తున్న అల్లరి, ఆకాశంలో బద్ధకంగా సా తున్న మేఘం ఒకటి భూమిపై ఇంత అందాన్ని ఆవాక్కై చూస్తూ జారిపడి పొలా గట్ల మధ్య తుళ్ళింతలు పడుతున్న మబ్బు తునకలా మీరు కనిపిస్తున్నారండీ'' అంటూ ముగించాడు విద్యాధర్.

ఆవాక్కయింది రజని. పరిచ యమైనప్పటి నుంచీ ఏదో తెలివిగా మాట్లాడుతున్నారనిపించింది. కానీ ఆ తెలి వెనుక డొల్లతనం లేదని నిగూఢమైన జ్ఞానం ఉందని అర్థమైంది. అయినా మా టలతో మభ్యపెట్టి తనని బోల్తా కొట్టించాలని చూడడం లేదు కదా! అమ్మో!'' జాగ్రత్తగా ఉండాలి. మళ్లీ సర్దుకుంది.

''మీలో చాలా భావుకత్వం ఉందే. పుస్తకాలు బాగా చదువుతారా'' అడిగింది రజని వెటకారాన్ని లోలోపలే దా ుకుంటూ.

''ఎప్పుడూ ఏదో ఒకటి చద వడమే నా హాబీ. కాకపోతే రాజకీయాల్లోకి దిగాక అంత తీరిక ఎక్కడిది?''

''ఏం చదువుతారు వీక్లీలూ,

## అంకిత క్రేజ్

**తాజాగా ఆర్తీ అగర్వాల్-అంకితల మధ్య స్టార్ రేస్ ఏర్పడిందంటున్నారు సినీపండితులు కొందరు. అయితే ఈ రేసులో ఆర్తీనే కాస్త ముందు వుందిట కూడా. తొలి ప్రాధాన్యత ఆర్తీకే. ఆమె గనక అందుబాటులో లేకపోతే అంకిత అంటున్నారట నిర్మాతలు, హీరోలు. అంకిత కూడా గ్లామర్ విషయంలో ఆర్తీకి సరిజోడే. అందచందాల ప్రదర్శనలో అంతగా మొహమాటాలు లేకపోవడం కూడా అంకితకి ప్లస్ అవుతోంది.**

-మానస



సినిమా మ్యాగజైన్లు'' వెక్కిరిస్తు న్నట్టుగా అడిగింది రజని.

అదేమీ పట్టించుకోనట్లుగా చెప్పుకుపోయాడతను. కీట్స్, షెల్లీ, కృష్ణశాస్త్రి రచనలంటే బా ా ఇష్టం. ఈ మధ్య సిటీకి వెళ్లినప్పు డు 'మెన్ ఫ్రం ది మార్స్, విమెన్ ఫ్రం వీనస్' తెచ్చాను. చాలా బాగుంది మీరు కూడా చదవండి. సినిమా పాటల సాహిత్యమంటే ఇష్టమే'' అంటు ముగించాడు.

ఒక్కసారి ఆశ్చర్యంగా చూసి ందతని వైపు రజని. పల్లెటూరిలో ఉండే ఇతనికి ఇన్ని విషయాలు తెలుసా అని. ఆలోచనగా పొలం గట్లపై నడవసాగింది.

ఒకవైపు వరిమళ్ళు, మరోవైపు పొద్దుతిరుగుడు, వేరుసెనగ పొలాల మధ్య సన్నని గట్టుమీద నడవడం ఇబ్బందిగా ఉంది. లేత పసుపురంగు చుడీదార్‌పై చిక్కని ఆకుపచ్చ చున్నీతో వనకన్యలా ఉంది రజని. రెండు చేతులూ బ్యాలెన్స్ కోసం పక్కకు చాచి అటూ ఇటూ ఒరుగుతూ నడవసాగింది.

తమకన్నా సన్నని నడుంతో ఒయ్యారంగా నడుస్తున్న ఆమె అందాన్ని చూసి తమను మించిన అందగత్తెలు లేరనుకుని మిడిసిపడ్డ పొద్దు తిరుగుడు పూలు ముఖం చిన్నబుచ్చుకుని సూర్యుడితో పాటు అటు వైపు తిరిగాయి.

గట్టు మీద నడుస్తున్న రజని హీల్స్ పట్టు తప్పడంతో ఒక్కసారి జారి వరిపొలంలో పడింది. ఒంటి నిండా బురద పట్టేసింది.

వెనకాలే వస్తున్న విద్యాధర్ కంగారుగా వచ్చి చెయ్యి అందించబోయాడు.

బింకంగా 'నో' అంటూ లేవబోయి, మళ్లీ జర్రున జారింది.

''ఈ బురదలో నడవడం మీకు అలవాటు లేదు. ఫర్వాలేదు రండి'' అంటూ చేతులు అందుకుని పైకి లేపాడు.

''మీరిక్కడే కూర్చోండి. పక్కనే వేరుసెనగ పంటలో స్ప్రింక్లర్లకు వేసిన పైప్ ఉంది లాక్కొస్తాను బురద కడుక్కుందురు గాని'' అంటూ గట్టుమీద కూర్చోబెట్టి వెళ్లాడు.

పైప్ తీసుకొచ్చి నీళ్ళు పట్టసాగాడు.

ఆమె రుద్దుకుంటూ కడిగినా బురద వదలడంలేదు.

''అలా మెల్లగా రుద్దితే అది వదలదు గానీ ఈ పైప్ పట్టుకోండి. నేను కడిగేస్తాను'' అంటూ చొరవగా రుద్దుతూ బురద కడిగేయసాగాడు.

అతని చేతులు ఎక్కడెక్కడో తగులుతున్నాయి. యవ్వన గిరులను తడుముతుంటే ఒళ్లంతా ఝల్లుమంది. మొదటిసారిగా మగస్పర్శతో శరీరం అచేతనమైంది. ఏం జరుగుతుందో తెలియడం లేదు. మేను పులకిస్తోంది. మనసు దూది పింజలా తేలిపోతోంది. అతని చేతులు శరీరంపై నాట్యం చేస్తున్నట్టుగా కదులుతున్నాయి. వంటికి మర్దన చేస్తున్నట్లుగా హాయిగా ఉంది స్పర్శ.

అభావంగా అతని వైపు చూసింది.

ఇవేమీ పట్టించుకునే ధోరణిలో లేడతను.

నిపుణుడైన సర్జన్ ఏకాగ్రతతో శస్త్రచికిత్స చేస్తున్నట్లుగా తన పని తాను చేసుకుపోతున్నాడు.

సంక్రాంతి ముందురోజు భోగిస్నానం చేసినంత హాయిగా, ఫ్రెష్‌గా ఉందా ఫీలింగ్. మాటల్లో చెప్పలేని భావమేదో మనసును తొలిచేస్తోంది.

''బురదంతా వదిలింది. ఇక లేవండి'' అన్న అతని మాటలతో ఈ లోకంలోకి వచ్చింది.

చున్నీని శుభ్రంగా ఉతికి పిండుతున్నాడు. ఏదో స్ఫురించిన దానిలా తన వైపు చూసుకుంది.

ఒక్కసారిగా ఉలిక్కిపడింది. చుడీదార్, పైజామా నీళ్లతో తడిసి వంటికి అతుక్కుపోయాయి. అసలే స్కిన్‌టైట్ చుడీదార్ కావడంతో ఉల్లిపొరలా వంటికి చుట్టుకుంది.

అప్రయత్నంగా ఆమె చేతులు గుండెలమీదికి వెళ్లాయి.


సిగ్గుతో మొహం ఎర్రగా మారింది. పై నున్న

సూర్యుడు కూడా ఆ ( ం్గుమీద తన ఎరుపు దనం ఎక్కడ తగ్గిపోతు ్దో అన్నట్టు మేఘాల చాటునుంచి బయటక ్చాడు.

''అక్కడ బావి దగ్గ ్పంప్‌రూం ఉంది. డ్రెస్ ఆరబెట్టుకుని ఇం ికి వెళ్దాం'' అన్నాడ తను. జరిగిందేమీ పట్ట ట్టుగా మామూలుగా ఉందతని ధోరణి.

మౌనంగా అతన్ని ఒ ుసరించింది రజని.

చున్నీ ఆమెకు అం( ్చి, చేయి పట్టుకుని మెల్లగా నడిపించసాగాడు




''రూంలోకి వెళ్లి (్ర ్ తీసి కిటికీలోంచి ఇవ్వండి. ఎండలో ఆరేస్తాను. తడిసిన బట్టల్తో ఊళ్ళోకి ె ్తే బాగుండదు'' అన్నాడతను.

కొద్దిసేపు తటపటా ుంచింది. డ్రెస్ తీసి ఇవ్వడమెలా అని వెనుకాడింది. కానీ తప్పదనుకుని రూ తలుపేసుకుని కిటికీలోంచి మడీదార్ అందించింది.

★ ★ ★

జరిగిన సంఘటన ( ర్తుకొచ్చిన కొద్దీ అనీజీగా ఉంది రజనికి. విద్యాధర్ ఎదుటపడాలంటే ఏదోలా ఉ ది. ఈ విషయాన్ని అతను ఎవరికైనా చెబితే తన పరువేం కాను. ఉక్రోషం పెరిగిపోతోందతనిపై. అంతలోనే ఎవరో కట్టిపడేసినట్టుగా, ఏదో తెలియని ావం తీయగా కళ్లలో మెదులుతోంది. తననే ఓరగా చూస్తూ చిరునవ్వులు ు ందిస్తున్నాడు. పరిహాసమా? అనురాగమా? తేల్చుకోలేకపోతోంది. ఇక ఈ డిస్ట్ర ్స్ భరించడం తన వల్ల కాదన్నట్టుగా ఒక నిర్ణయానికి వచ్చిన దానిలా లేచింది.

''బామ్మా మీతో ఓ విషయం చెప్పాలి'' అంటూ వచ్చింది రజని.

''ఏంటమ్మా'' అ ి కావేరమ్మ.

''ఎక్కడైనా వేరే చిన్న ఇల్లు చూసిపెడితే నేను అందులో ఉంటాను.'' అంది రజని నెమ్మదిగా తలదిం ుకుని.

''అదేంటమ్మాయ్. ఇలా అంటావు. ఇంత పెద్ద ఇల్లు పెట్టుకుని వేరే ఎక్కడికో ఎందుకు. ఇక్కడ కేమైనా ఇబ్బందిగా ఉందా?'' అంది కావేరమ్మ నొచ్చుకున్నట్టుగా. ''అయ్యో అ ేం కాదు. ఎన్నాళ్లని మీకు భారంగా ఉంటాను'' నొచ్చుకున్నట్టుగా అంది రజని

''నువ్వు అన్నంత ( ాత్రాన మాకేమీ భారం కాదమ్మా. మీ నాన్న ు ఎంతో నమ్మకంతో ఇక్కడికి ప ంచారు. అదీ కాకుండా ఇన్నాళ్లకు ఈ ఒంటి ప్రాణానికి తోడు దొరికిందని సం ి పడ్డాను. ఇప్పుడు నువ్వు ఇలా అంటే ఎలా? ఈ ముసల్దాన్ని వదిలేసి వెళ్లిపోతా !'' అంది నీళ్ళు నిండిన కళ్లతో.

కరిగిపోయింది రజ ''ఎక్కడికీ వెళ్లనులే బామ్మా!'' అంది చేతిలో చేయి వేసి ఆప్యాయంగా నొక్కు ూ.

★ ★ ★

''నాన్నా ఏదోలా మే ్జ్ చేసి నాకు ట్రాన్స్‌ఫర్ చేయించండి'' అంది రజని.

''అదేం(టా. అకస్మా ్తుగా ఇలా..'' అడిగారు మాస్టారు అనునయంగా.

సాయం సంధ్యవేళ ఇ ద్దరూ మామిడితోటలో మాట్లాడుకుంటూ వెళ్తున్నారు. ఆరోజు పొద్దున్నే వచ్చారు నవనీతం మాస్టారు కూతుర్ని చూసి వెళ్దామని. ''ఊళ్ళో ప్రతి ఒక్క రూ ఏదో మిష మీద నాతో మాట్లాడాలని ప్రయత్నించడం, కలిసిన ప్రతి ఆడ ాళ్ళు నువ్వు మాస్టారి కూతురివా అంటూ బుగ్గలు నొక్కడం ఎంబరాసింగ్ ఉంది నాన్నా'' అంది రజని.

మళ్లీ అందుకుంది. ్పైగా ఆ విద్యాధర్ ఒకరు. అన్ని విషయాల్లో అతి చొరవ చూపిస్తూ, ప్రతి ిషయం పట్టించుకోవడం, నాకసలు స్వేచ్ఛలేకుండా పోతోంది'' అంది రజని ాదిస్తున్నట్టుగా.

మాస్టారు నవ్వుతూ ఫక్కి తిరిగారు. ''ఊరివాళ్ళ ప్రవర్తనలో తప్పేం లేదమ్మా. నేను ఇక్కడ ిచేసినప్పటి నుంచి నేనంటే ఎంతో అభిమానం. ఈ ఊరి పిల్లలు ఎంతోమంది నా దగ్గ ... మంచి స్థితిలో ఉన్నారు. ఆ కృతజ్ఞత ... నీ మీద అభిమానం చూపిస్తున్నారు. ... నీ మీద పెట్టుకున్నారు. వాళ్లది స్వచ్ఛ ... మనసమ్మా'' చెప్పారు మాస్టారు.

ఇక విద్యాధర్ సంగతంటావా. అత ... యం.యస్సీ అగ్రికల్చర్ చదివినా తన ... రికి వచ్చి వ్యవసాయం చేసుకుంటున్నా ... విజ్ఞానంతో ఈ ఊరివాళ్లతో ఆధునిక ప ... వ్యవసాయం చేయిస్తున్నాడు. నువ్వనుకుం ... న్నంత చిల్లర మనస్తత్వం లేదతనిలో'' చెప్పడం ముగించాడు మాస్టారు.

ఆకాశంలో మబ్బులు ఒక్కొక్కటిగా విడిపోతున్నాయి.

★ ★ ★

ఆ రోజు స్కూల్లో కాంపిటీషన్స్ ఉండడంతో ఆలస్యమైంది. అప్పటికే చీకటి పడింది. ఇంటికి తీసుకెళ్లడానికి తోడుగా రంగా వచ్చాడు.

ఇద్దరూ నెమ్మదిగా నడుస్తున్నారు.

కాళ్ల దగ్గర ఏదో కుట్టినట్లనిపించింది రజనికి. వంగి చూసుకుని చిన్న దెబ్బే అనుకుంది. పరిశీలనగా చూసిన రంగా గుర్తుపట్టేశాడు. వెంటనే నలుగురినీ కేకేసి పిల్చి చెప్పాడు. అమ్మాయి గార్ని పాము కరిచిందని.

హుటాహుటిన ఆమెను ఇంటికి తరలించారు. రజని కళ్ళు మూసుకుపోతున్నాయి. మగతగా ఉంది. విషయం తెలిసిన విద్యాధర్ నాటు వైద్యుడిని తీసుకుని పరిగెత్తుకు వచ్చాడు. విషం పిండేసి ఆకు పసర్లతో కట్టుకట్టాడు.

అయినా రజనికి స్పృహ రాకపోవడంతో ఎందుకైనా మంచిదని హాస్పిటల్‌కు తీసుకెళ్దామని సూచించాడు నాటువైద్యుడు. విద్యాధర్ వెంటనే ఎడ్లబండి ఏర్పాటుచేశాడు. ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని టౌనుకి తీసుకెళ్లాడు. విద్యాధర్ స్వయంగా రావడంతో అంత రాత్రి వేళైనా డాక్టర్ వచ్చి చికిత్స చేశాడు. సెలైన్ ఎక్కించాడు. వెంట వచ్చిన ఊరివాళ్లంతా ఆందోళనగా చూడసాగారు.

★ ★ ★

రజని మగతగా కళ్ళు తెరచింది. చుట్టూ చూసింది. తనిప్పుడు ఇంట్లోనే ఉంది. మంచం చుట్టూ గ్రామస్తులు నిలబడి ఉన్నారు. బామ్మ పక్కనే కూర్చుని బత్తాయి పళ్ల రసం తీస్తోంది. విద్యాధర్, మాస్టారు మౌనంగా కూర్చున్నారు.

రజని కళ్ళు తెరిచేసరికి ఒక్కసారిగా అందరూ ఈ లోకంలోకి వచ్చారు. అందరికళ్ళలో ఆనందం కనిపిస్తోంది. వాళ్లందరి ఆప్యాయత చూసి ఆమె గుండె పొరల్లో ఎక్కడో కదలిక, కళ్లలో నీళ్ళు సుడి తిరిగాయి. ఇంతటి అభిమానాన్ని, ఆప్యాయతను కురిపించే వీళ్లనా తాను వదిలి వెళ్లాలనుకుంది. స్వచ్ఛమైన పల్లె హృదయాలు అనురాగాన్ని తాను న్యూసెన్స్ అనుకుంది. నిజంగా తాను చదువుకున్న మూర్ఖురాలు. తేటనీరులాంటి చల్లని మనసులను వదిలి ఇక తానెక్కడికీ వెళ్లదు అనుకుంది స్థిరంగా.

ఆమె కన్నీరు చూసి విద్యాధర్ ఆందోళనగా వచ్చి తుడవబోయాడు.

వద్దనట్టుగా అతని చేతిని అలాగే పట్టుకుంది. 'కరిగిపోనీ...మనసులోని కల్మషమంతా కరిగిపోనీ...కమ్ముకున్న పొరలన్నీ వీడిపోనీ...' అన్నట్టుగా కన్నీళ్ళు జలజలరాలుతూనే ఉన్నాయి.

రజని, విద్యాధర్ కళ్లలోకే చూస్తోంది.

మాస్టారు దగ్గరకు రావడంతో ఆమె చేతిలోనుంచి తన చేతిని తీసేసుకోవడానికి యత్నించాడు విద్యాధర్.

ఆమె మరింత గట్టిగా పట్టుకుందతని చేయిని తండ్రి వైపు చూస్తూ.

ఆశీర్వదిస్తున్నట్టుగా నీళ్ల నిండిన కళ్లతో ఆనందం వ్యక్తం చేశారు మాస్టారు.

☆